# ఇండియన్ జాగ్రఫీ

**1.** ప్రపంచం మొత్తం భూభాగంలో భారతదేశ భూభాగ శాతం ఎంత?

1) 16.1 శాతం 2) 22.5 శాతం 3) 2.4 శాతం 4) 8.2 శాతం

**2.** భారతదేశానికి ఉత్తరాన ఉన్న పర్వత శ్రేణులేవి?

1) హిమాలయాలు 2) ఆరావళి పర్వతాలు 3) రాజమహల్ కొండలు 4) కారాకోరం పర్వతాలు

**3.** భారతదేశ దక్షిణ సరిహద్దు అయిన ఇందిరా పాయింట్ ఎక్కడ ఉంది?

1) తమిళనాడులోని కన్యాకుమారి

2) అండమాన్ నికోబార్ దీవుల్లోని గ్రేట్ నికోబార్‌లో

3) లక్షదీవుల్లోని మిన్‌కాయ్ దీవిలో

4) ఏదీకాదు

**4.** భారతదేశ తూర్పు-పడమర సరిహద్దుల మధ్య దూరం?

1) 3214 కి.మీ. 2) 2601 కి.మీ. 3) 2933 కి.మీ. 4) 6210 కి.మీ.

**5.** ఏ తీర ప్రాంతాన్ని కొంకణ తీరం అని పిలుస్తారు?

1) గోవా - కర్ణాటక 2) మహారాష్ట్ర - కర్ణాటక

3) కర్ణాటక - కేరళ 4) మహారాష్ట్ర - గోవా

**6.** భారతదేశ మొత్తం తీరరేఖ పొడవు?

1) 7516 కి.మీ. 2) 6,100 కి.మీ. 3) 2314 కి.మీ. 4) 15,200 కి.మీ.

**7.** దేశంలో ఎన్ని రాష్ట్రాలు అంతర్జాతీయ భూసరిహద్దును కలిగి ఉన్నాయి?

1) 5 రాష్ట్రాలు 2) 17 రాష్ట్రాలు 3) 9 రాష్ట్రాలు 4) 16 రాష్ట్రాలు

**8.** వింధ్య పర్వతాలకు తూర్పున కైమూర్ పర్వతాలు విస్తరించి ఉన్నాయి. అయితే సాత్పూరా పర్వతాలకు తూర్పున ఏ పర్వతాలు విస్తరించి ఉన్నాయి?

1) రాజమహల్ 2) అజంతా 3) మైకాల్ 4) నీలగిరి

**9.** భారతదేశానికి - పాకిస్థాన్‌కు మధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దును ఏమని పిలుస్తారు?

1) మెక్‌మోహన్ రేఖ 2) రాడ్‌క్లిఫ్ రేఖ 3) డ్యూరాండ్ రేఖ 4) సర్‌క్రీక్ రేఖ

**10.** అండమాన్ దీవులకు నికోబార్ దీవులకు మధ్య ఉన్న సరిహద్దు రేఖ ఏది?

1) డంకన్ పాస్ 2) 9 డిగ్రీల ఛానల్ 3) 7 డిగ్రీల ఛానల్ 4) 10 డిగ్రీల ఛానల్

**11.** భారత్, మయన్మార్ దేశాలను వేరు చేస్తున్న పర్వతాలు?

1) హిమాలయాలు 2) పూర్వాంచల్ పర్వతాలు

3) గారో, ఖాసీ పర్వతాలు 4) డీఫ్లా, పిప్లా పర్వతాలు

**12.** పాకిస్థాన్ దేశంతో అత్యంత పొడవైన అంతర్జాతీయ భూ సరిహద్దు కలిగి ఉన్న రాష్ట్రం ఏది?

1) జమ్మూకశ్మీర్ 2) పంజాబ్ 3) రాజస్థాన్ 4) హరియాణా

**13.** భారతదేశ ప్రామాణిక రేఖాంశమైన $82\,{}^{1}/_{2}{}^{\circ}$ తూర్పు రేఖాంశం ప్రపంచ ప్రామాణిక రేఖాంశమైన గ్రీనిచ్ రేఖాంశానికి ఎంత కాల వ్యత్యాసం ఉంది?

1) $5\,{}^{1}/_{2}$ గంటలు ఆలస్యం 2) 2 గంటలు ముందుగా

3) $5\,{}^{1}/_{2}$ గంటలు ముందుగా 4) 2 గంటలు ఆలస్యంగా



R-23-10-16

www.eenadupratibha.net
www.eenadupratibha.net

**14.** దేశంలో అత్యంత పొడవైన తీరరేఖ కలిగిన రాష్ట్రం ఏది?

1) ఆంధ్రప్రదేశ్ 2) గుజరాత్ 3) మహారాష్ట్ర 4) తమిళనాడు

**15.** అతి పెద్ద కేంద్రపాలిత ప్రాంతం ఏది?

1) పాండిచ్చేరి 2) చండీగఢ్

3) అండమాన్, నికోబార్ దీవులు 4) లక్షదీవులు

**16.** దేశంలో అత్యల్ప విస్తీర్ణం కలిగిన రాష్ట్రం ఏది?

1) సిక్కిం 2) గోవా 3) మేఘాలయ 4) త్రిపుర

**17.** కింది రాష్ట్రాల్లో భూ పరివేష్టిత రాష్ట్రం కానిది ఏది?

1) ఝార్ఖండ్ 2) చత్తీస్‌గఢ్ 3) పంజాబ్ 4) తెలంగాణ

**18.** హిమాలయ పర్వతాల ఉద్భవం ప్రారంభమైన కాలం ఏది?

1) ప్రికాంబ్రియన్ 2) గోండ్వానా 3) సైల్యూరియన్ 4) టెర్షియరీ

**19.** భారతదేశంలో విస్తరించి ఉన్న హిమాలయాల్లో ఎత్తయిన శిఖరం ఏది?

1) కాంచనగంగ 2) ధవళగిరి 3) గాడ్విన్ ఆస్టిన్ 4) ఎవరెస్ట్

**20.** హిమాద్రి హిమాలయాలు ప్రధానంగా ఏ రకమైన శిలలతో ఏర్పడి ఉన్నాయి?

1) గ్రానైట్ 2) సిస్ట్ 3) నీస్ 4) పైవన్నీ

**21.** ప్రపంచ ప్రసిద్ధి చెందిన కశ్మీర్ లోయ ఏయే పర్వత శ్రేణుల మధ్య విస్తరించి ఉంది?

1) హిమాద్రి - హిమాచల్ 2) హిమాచల్ - పీర్‌పంజాల్

3) హిమాద్రి - పీర్‌పంజాల్ 4) హిమాచల్ - శివాలిక్

**22.** పండ్ల తోటలకి, శృంగాకార అడవులకి ప్రసిద్ధి చెందిన హిమాలయ పర్వత ప్రాంతం ఏది?

1) హిమాద్రి శ్రేణి 2) హిమాచల్ శ్రేణి 3) శివాలిక్ శ్రేణి 4) ఏదీకాదు

**23.** హిమాలయ పర్వత పాదాలు అని వేటిని అంటారు?

1) శివాలిక్ కొండలు 2) హిమాచల్ శ్రేణులు

3) హిమాద్రి శ్రేణులు 4) పీర్‌పంజాల్ శ్రేణులు

**24.** శివాలిక్ కొండలను ఖండించుకుంటూ ప్రవహించే చిన్నచిన్న ప్రవాహాలను ఏమని పిలుస్తారు?

1) తెరాయ్ 2) డూన్‌లు 3) ఛోస్ 4) ప్లామా

**25.** దేశంలో ప్రసిద్ధి చెందిన 'సియాచిన్' హిమానీనదం ఏ పర్వతాల్లో విస్తరించి ఉంది?

1) హిమాలయాలు 2) కారాకోరం పర్వతాలు

3) జస్కర్ పర్వతాలు 4) లడఖ్ పర్వతాలు

**26.** నాథులా, జీలప్ లా కనుమలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) హిమాచల్ ప్రదేశ్ 3) సిక్కిం 4) జమ్మూకశ్మీర్

**27.** ధవళాధర్ శ్రేణులు ఏయే రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి?

1) జమ్మూకశ్మీర్, హరియాణా 2) హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాంఖండ్

3) ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ 4) ఉత్తర్ ప్రదేశ్, బిహార్

**28.** గుల్మార్గ్, పహల్‌గావ్ వేసవి విడిది కేంద్రాలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?

1) జమ్మూకశ్మీర్ 2) ఉత్తర్ ప్రదేశ్ 3) హిమాచల్‌ప్రదేశ్ 4) సిక్కిం

**29.** కిందివాటిలో శివాలిక్ కొండలకు ఉన్న వివిధ పేర్లలో సరైనవి ఏవి?

1) జమ్మూ కొండలు, ధాగ్ కొండలు 2) డాఫ్లా కొండలు, అబోర్ కొండలు
3) డాఫ్లా కొండలు, దుధువా కొండలు 4) పైవన్నీ

**30.** ఉత్తర మైదానాల్లోని కొత్త ఒండ్రు నేలలను ఏమని పిలుస్తారు?

1) బాబర్ 2) భంగర్ 3) ఖాదర్ 4) తెరాయ్

**31.** రాజస్థాన్, పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లో కార్బొనేట్ లవణాలతో కూడిన చవుడు నేలలను ఏమని పిలుస్తారు?

1) బాబర్ 2) కంకర్ 3) రే/ కల్లార్ 4) పైవన్నీ

**32.** ఉత్తర భారతదేశంలో రెండు నదుల మధ్య విస్తరించి ఉన్న మైదాన ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?

1) డూన్ 2) రే 3) దోబ్ 4) అన్నీ

**33.** దేశంలో అత్యధిక జనసాంద్రత కేంద్రీకృతమై ఉన్న ప్రాంతం ఏది?

1) తూర్పు తీర మైదానం 2) దక్కన్ పీఠభూమి
3) ఉత్తర మైదానం 4) వాయవ్య భారతదేశం

**34.** దేశంలో అత్యంత పురాతనమైన భూ స్వరూపం ఏది?

1) హిమాలయ పర్వత ప్రాంతం 2) ఉత్తర మైదాన ప్రాంతం
3) ఈశాన్య భారతదేశం 4) దక్కన్ పీఠభూమి ప్రాంతం

**35.** దక్కన్ పీఠభూమిలోని వాయవ్య ప్రాంతంలో విస్తరించి ఉన్న నేలలు ఏవి?

1) నల్లరేగడి 2) ఎర్రనేలలు 3) ఒండ్రు నేలలు 4) లేటరైట్ నేలలు

**36.** 'రూఫ్ ఆఫ్ ఇండియా' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?

1) విదర్భ పీఠభూమి 2) కెనరా పీఠభూమి
3) మాల్వా పీఠభూమి 4) ఛోటా నాగపూర్ పీఠభూమి

**37.** పాత ఒండ్రు నేలలను ఏమని పిలుస్తారు?

1) భంగర్ నేలలు 2) ఖాదర్ నేలలు 3) బాబర్ నేలలు 4) తెరాయ్ నేలలు

**38.** ఉత్తర మైదానాల్లో ఎల్లప్పుడూ తడిగా ఉండే నేలలను ఏమని పిలుస్తారు?

1) బాబర్ నేలలు 2) రే నేలలు 3) తెరాయ్ నేలలు 4) ఏదీకాదు

**39.** ద్వీపకల్ప భారతదేశం ఏ మహాయుగానికి చెందింది?

1) ప్రికాంబ్రియన్ 2) కార్బొనిఫెరస్ 3) టెర్షియరీ 4) పైవన్నీ

**40.** దామోదర్ నది, సువర్ణరేఖా నదులు ఏ పీఠభూమి ద్వారా ప్రవహిస్తున్నాయి?

1) మాల్వా పీఠభూమి 2) విదర్భ పీఠభూమి
3) ఛోటా నాగపూర్ పీఠభూమి 4) షిల్లాంగ్ పీఠభూమి

**41.** $23\ ^1/_2^{\circ}$ ఉత్తర అక్షాంశమైన కర్కటరేఖ దేశంలో ఎన్ని రాష్ట్రాల మీదుగా వెళ్తుంది?

1) 5 2) 8 3) 9 4) 7

**42.** చిల్కా సరస్సులో విస్తరించి ఉన్న దీవి ఏది?

1) శ్రీహరికోట 2) పియర్‌కుడ్ 3) సాల్‌సెట్టి 4) అంజి దీవి

**43.** దేశంలో ప్రవాళ భిత్తికలతో ఏర్పడిన దీవులు ఏవి?

1) లక్షదీవులు 2) అండమాన్ దీవులు 3) మజూలీ దీవి 4) కోకో దీవులు

**44.** ముంబయి - పుణె నగరాలను కలుపుతున్న కనుమ ఏది?

1) పాల్‌ఘాట్ కనుమ 2) తాల్‌ఘాట్ కనుమ

3) భోర్‌ఘాట్ కనుమ 4) మెల్‌ఘాట్ కనుమ

**45.** పంజాబ్ హిమాలయాలు, కుమయూన్ హిమాలయాల మధ్య ప్రవహిస్తున్న నది ఏది?

1) సింధూ నది 2) కాళీ నది 3) తీస్తా నది 4) సట్లెజ్ నది

**46.** తూర్పు కనుమల్లోకెల్లా ఎత్తయిన పర్వత శిఖరం ఏది?

1) అనైముడి 2) కల్సుబాయ్ 3) మహేంద్రగిరి 4) హరిశ్చంద్ర

**47.** ఏ రాష్ట్ర తీరప్రాంతాన్ని 'కోరమాండల్ తీరం' అంటారు?

1) కేరళ తీరం 2) మహారాష్ట్ర, గోవా తీరం

3) ఉత్తర ఆంధ్రా తీరం 4) తమిళనాడు తీరం

**48.** లాగూన్‌లకు ప్రసిద్ధి చెందిన తీర ప్రాంతం ఏది?

1) మలబార్ తీరం 2) కొంకణ్ తీరం 3) ఉత్కళ్ తీరం 4) సర్కార్ తీరం

**49.** తమిళనాడు, కేరళ రాష్ట్రాలను కలుపుతున్న కనుమ ఏది?

1) బోర్‌ఘాట్ కనుమ 2) తాల్‌ఘాట్ కనుమ 3) పాల్‌ఘాట్ కనుమ 4) కైబర్ కనుమ

**50.** సహ్యాద్రి పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

1) ఆరావళి పర్వతాలు 2) వింధ్య పర్వతాలు 3) పశ్చిమ కనుమలు 4) తూర్పు కనుమలు

**51.** పశ్చిమ కనుమల్లో విస్తరించి ఉన్న ప్రధాన కనుమలు ఏవి?

1) పాల్‌ఘాట్ కనుమ 2) బోర్‌ఘాట్ కనుమ 3) తాల్‌ఘాట్ కనుమ 4) పైవన్నీ

**52.** దేశంలో విస్తరించి ఉన్న అతి పురాతన పర్వతాలు ఏవి?

1) ఆరావళి పర్వతాలు 2) వింధ్య పర్వతాలు

3) హిమాలయ పర్వతాలు 4) కారాకోరం పర్వతాలు

**జవాబులు**

1-3; 2-4; 3-2; 4-3; 5-4; 6-1; 7-2; 8-3; 9-2; 10-4; 11-2; 12-3; 13-3; 14-2; 15-3; 16-2; 17-3; 18-4; 19-1; 20-4; 21-3; 22-2; 23-1; 24-3; 25-2; 26-3; 27-2; 28-1; 29-4; 30-3; 31-3; 32-3; 33-3; 34-4; 35-1; 36-4; 37-1; 38-3; 39-2; 40-3; 41-2; 42-2; 43-1; 44-3; 45-4; 46-3; 47-4; 48-1; 49-3; 50-3; 51-4; 52-1.

రచయిత: ***ఎస్.వి. నారాయణ***